4న సంగీత విభావరి

ఏలూరు అర్బన్: శతాబ్ది గాయకుడు ఘంటసాల శతజయంతి సందర్భంగా హిందూ యువజన సంఘం, ఘంటసాల సంగీత కళాశాల, జిల్లా రచయితల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి వైఎంహెచ్ఎ హాలులో ఘంటసాల సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి నాగాస్త్ర అన్నారు. ఘంటసాల సంగీత కళాశాల ముఖ్య పాలనాధికారి వి.రేవతిరామకుమార్ మాట్లాడుతూ ప్రధానంగా ఏలూరులోని ఔత్సాహిక గాయనీ, గాయకులు ఘంటసాలకు సమర్పించే గాన నీరాజనం ఇదని, సంగీత ప్రియులు, ఘంటసాల అభిమానులు అందరూ కార్యక్రమంలో పాల్గొని ఘంటసాలకు ఘన నివాళులర్పించాలని కోరారు. శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సాహిత్యమండలి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఘంటసాల విగ్రహానికి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సాహిత్య, కళాసంఘాలు అందరూ కలిసి పూలమాల వేసి నివాళులర్పిస్తారని జిల్లా రచయితల సంఘం కోశాధికారి లేళ్ల వెంకటేశ్వరరావు తెలిపారు.

రైతాంగాన్ని ఆదుకుంటా

ఆక్వాకు జోన్‌తో సంబంధం లేకుండా రూపాయిన్నరకే కరెంట్

సబ్సిడీలన్నీ కొనసాగిస్తాం

'తాడేపల్లిగూడెం'లో అభివృద్ధి లేదు.. అంతా అవినీతే

మూడు రోజుల పర్యటన ముగింపు సభలో చంద్రబాబు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, తాడేపల్లిగూడెం

తాము అధికారంలోకి వస్తే ఆక్వా, వరి రైతులను ఆదుకుంటామని, ఆక్వా సాగు చేసే ప్రతి రైతుకూ జోన్‌తో సంబంధం లేకుండా రూ.1.50కే కరెంట్ ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మూడు రోజులపాటు సాగిన చంద్రబాబు పర్యటన శుక్రవారం రాత్రి తాడేపల్లిగూడెంలో బహిరంగ సభతో ముగిసింది. తొలి రోజు ఏలూరు కలపర్రు టోల్‌గేట్ నుంచి దెందులూరు, చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించారు. రెండో రోజు పోలవరం, కొవ్వూరు నియోజకవర్గాల్లో పర్యటించారు. చివరిరోజు నిడదవోలు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో పర్యటించారు. నూతన పశ్చిమగోదావరి జిల్లాలోకి సాయంత్రం ఆరున్నరకు నందమూరు నుంచి పర్యటన ప్రారంభించారు. నవాబ్‌పాలెంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఇక్కడ రైతులు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని జగన్ చిదిమేశారన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేసే పరిస్థితి లేకుండా చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులను ఆదుకుంటామన్నారు. అనంతరం అక్కడి నుంచి తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రవేశించి రోడ్‌షోగా శేషమహల్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ చంద్రబాబు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారని విమర్శలు గుప్పించారు. ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి టిడిపికి కంచుకోట అని, 2014లో మాదిరిగానే మళ్లీ అన్ని సీట్లూ గెలిపించాలని కోరారు. బాబాయ్‌ని చంపిన వ్యక్తి సిఎంగా ఉండడానికి అర్హత లేదన్నారు. రోడ్లు అత్యంత దారుణంగా ఉన్నాయని, జగన్ ఉద్యోగాలు.. జంపాల స్కీమ్ పెట్టారా అంటూ ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు పిఆర్‌సి, సిపిఎస్ రద్దు చేయకుండా మోసం చేశారన్నారు. చిల్లర కొట్టు, చిల్లకొట్టుడు మంత్రి అంటూ మంత్రి కొట్టు సత్యనారాయణను ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి వదిలేసి సొంత పనులు చేసుకుంటున్నారన్నారు. లేవుట్లు వేస్తే ఎకరానికి రూ.50 లక్షలు నిర్మాణదారుల నుంచి పెద్దఎత్తున డబ్బు, షిఫ్ట్ ఆపరేటర్ పోస్టుకు పది లక్షలు, బార్ లైసెన్సులకు రూ.25 లక్షలు తీసుకుంటున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో అవినీతి లేదన్నారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో 400 గజాలు ఆక్రమించారన్నారు. హమాలీల నుంచి టన్నుకు రూ.25 దోచేస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే విమానాశ్రయ భూముల్లో నివాసం ఉంటున్నవారికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కొన్ని కారణాల ఇవ్వలేకపోయామన్నారు. టిడిపి నేత కరెళ్ల రఘుబాబు మాట్లాడుతూ తనపై 18 కేసులు పెట్టారని, నాన్ బెయిల్‌బుల్ కిడ్నాప్ కేసులు పెట్టి తీవ్రంగా వేధిస్తున్నారన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. సభ అనంతరం చంద్రబాబు గన్నవరం బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

ధాన్యం కొనుగోలులో ఆలస్యంపై అన్నదాతల ఆగ్రహం

గోనె సంచుల కొరతపై కౌలు రైతుల నిరసన

తేమ శాతం పేరుతో ఇబ్బందులు దారుణం

ప్రజాశక్తి - ఉంగుటూరు

ధాన్యం కొనుగోలులో ఆలస్యం వల్ల కల్లాల్లోను, ఇళ్ల వద్ద ధాన్యం ఉండిపోయి ఇబ్బందులు పడుతున్నామని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో కైకరంలోని రైతుభరోసా కేంద్రం ఎదుట శుక్రవారం రైతులు, కౌలు రైతులు మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో ధర్నా చేపట్టారు. తేమ శాతం నిర్ధారణ, గోనెసంచుల కోసం కాళ్లకు చెప్పులు అరిగేలా తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, కౌలురైతు సంఘం జిల్లా కన్వీనర్ కె.అప్పారావు మాట్లాడుతూ కైకరం ఆయకట్టులో మూడు వేల ఎకరాల్లో వరి సాగు చేయగా ఇప్పటి వరకు 90 శాతం వరి కోతలు పూర్తయ్యాయన్నారు. 700 ఎకరాలకు సంబంధించిన ధాన్యం మాత్రమే కొనుగోలు చేయగా మిగిలిన ధాన్యం కల్లాల్లోనే ఉండిపోయిందన్నారు. గోనె సంచులు అందుబాటులో లేవన్నారు. గోనెసంచుల కొరత లేదని అధికారులు చేస్తున్న ప్రకటనలకు క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పొంతన లేదన్నారు. గోనె సంచులు వెంటనే అందించాలని కోరారు. బస్తాల్లోకి ఎక్కించిన ధాన్యాన్ని లారీల సమస్యతో తీసుకెళ్లకపోవడం వల్ల ఎక్కడికక్కడే ధాన్యం నిల్వ ఉండిపోయిందన్నారు. ఆర్‌బికెల్లో 17 శాతం తేమ వచ్చిన ధాన్యం మిల్లులకు చేరిన తర్వాత తేమ శాతం ఎక్కువ ఉందని చెప్పి తరుగు పేరుతో రైతులు డబ్బు చెల్లించాలని కోరడం దారుణమని విమర్శించారు. తేమ శాతం, తరుగుకు సంబంధించి డబ్బు చెల్లించకపోతే ధాన్యం అన్‌లోడ్ చేసుకోవడం లేదన్నారు. ఆర్‌బికెల్లోనే తేమ శాతాన్ని ఫైనల్ చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘాల నాయకులు ఆర్‌బికె అధికారులను కలిసి ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతి శ్రీనివాస్, తుంపాల అర్జున, కె.అప్పలనాయుడు, సిద్దాబత్తుల వెంకటస్వామి, శానం పాండు రంగారావు, సంపత వెంకన్న, రాగోలు నాగేశ్వరరావు, సనపల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు

సిఐటియు రాష్ట్ర మహాసభ సందర్భంగా..

2న భారీ ప్రదర్శన, బహిరంగ సభ

- హాజరుకానున్న కేరళ సిఎం పినరయి విజయన్
- సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి
- ఐదు రోజులపాటు సాంస్కృతిక ప్రదర్శనలు, సెమినార్లు
- మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎంఎల్‌సి షేక్ సాబ్జి
- మహాసభ నిర్వహణకు అంతా సహకరించాలి
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం

సిఐటియు ఆవిర్భవించాక తొలిసారి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జనవరి 2, 3, 4 తేదీల్లో సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా రెండో తేదీన భారీ కార్మిక, ప్రజా ప్రదర్శన నిర్వహించనున్నట్లు మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎంఎల్‌సి షేక్ సాబ్జీ తెలిపారు. బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరు కానున్నారని, ఈ సందర్భంగా 70 వేల మందితో ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక, ఉద్యోగుల హక్కులు హరించే విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ రూ.15 వేల నుంచి రూ.16 వేలకు మించి ఇచ్చే పరిస్థితి లేదన్నారు. సుమారు మూడు లక్షల మంది కార్మికులకు రూ.11 వేలకు మించి వేతనం రావడం లేదన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడిచినా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల హక్కులను కాలరాశారని విమర్శించారు. విద్యుత్ ప్రయివేటీకరణతోపాటు అన్ని రంగాల ప్రయివేటీకరణకు కేంద్రం దుందుడుకుగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన 11 హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే పెట్రో కారిడార్ వంటివి వచ్చేవని, తద్వారా ఉద్యోగావకాశాలు పెరిగేవన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వాల హయాంలో ఆందోళనలపై నిర్బంధం పెరిగిందని, ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటిపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులను సంఘటితపర్చి పోరుబాటలో నిలిపేది సిఐటియు ఒక్కటేనన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాలను రద్దు చేసి యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారన్నారు. సుమారు 18 ఏళ్ల నుంచి ఏప్రభుత్వమూ కనీస వేతన సవరణ చేయలేదన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిడిపిగానీ, గత మూడున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వంగాని కనీస వేతన సవరణ ఊసే మరిచాయన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన రూ.12 వందల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా మళ్లించిందని, వాటిని వెంటనే వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతుంటే నిర్బంధం విధిస్తున్నారని విమర్శించారు. మహాసభలో మూడేళ్ల కాలంలో జరిగిన పోరాటాలు, ఆందోళనలు, ఉద్యమాలపై చర్చించి రానున్నకాలంలో చేపట్టాల్సిన ఉద్యమాలకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. భారీ ప్రదర్శన, బహిరంగ సభకు ముందు ఐదు రోజులపాటు పట్టణంలో సాంస్కృతిక ప్రదర్శనలు, సెమినార్లు నిర్వహిస్తామన్నారు. మహాసభ జయప్రదానికి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ మల్టీప్లెక్స్ వెనుక ఉన్న అల్లూరి శ్రీరామరాజు కల్యాణ వేదికలో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ మహాసభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. సమావేశంలో ఆహ్వాన సంఘం కోశాధికారి బి.వాసుదేవరావు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నేతలు

మహనీయుల ఆశయ సాధనే నిజమైన నివాళి

అన్నే అనసూయ, జెన్నీ మార్క్స్ వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - ఏలూరు

మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పవర్‌పేటలోని అన్నే భవనంలో అన్నే అనసూయ ఐదో వర్ధంతి, జెన్నీ మార్క్స్ 141వ వర్ధంతి సభను ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అన్నే అనసూయ, జెన్నీ మార్క్స్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. సభలో రవి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం ఆశయ సాధన లక్ష్యంగా అనసూయ, జెన్నీ మార్క్స్ కృషి చేశారని కొనియాడారు. మహిళల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. తమ యావత్ జీవితాన్ని పీడిత ప్రజల హక్కుల కోసం త్యాగం చేశారని చెప్పారు. నేటి సమాజంలో మహిళలు, దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికుల కష్టాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పీడిత ప్రజలు తమ హక్కుల కోసం మహనీయుల త్యాగాల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. హేలాపురి బాలోత్సవం కమిటీ అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కన్వీనర్ పి.హైమావతి, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడారు. కార్యక్రమంలో అనసూయ కుటుంబ సభ్యులు అన్నే కల్పన, కిలారి సీతారామయ్య, వివిధ సంఘాల నాయకులు పి.కిషోర్, వి.సాయిబాబు, బి.జగన్నాథరావు, వివిఎన్.ప్రసాద్, జె.గోపి, జి.శారద, పి.వెంకటరమణ, ఎ.ఉషారాణి, నిర్మల పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యాన

అన్నే అనసూయమ్మ ఆశయ సాధనకు నిరంతర కృషే ఆమెకు నిజమైన నివాళులు అని ఐద్వా జిల్లా కన్వీనర్ పి.హైమావతి అన్నారు. స్వాతంత్ర సమరయోధురాలు, మహిళా ఉద్యమ నేత అన్నే అనసూయమ్మ ఐదో వర్ధంతి సభ ఐద్వా నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గన్ బజార్ సెంటర్లో నిర్వహించారు. ఈ సభలో హైమావతి మాట్లాడుతూ అనసూయమ్మ స్వాతంత్రోద్యమంలో గాంధీ పిలుపును అందుకుని తన బంగారాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడారన్నారు. వ్యవసాయ కార్మికులు, పేదల కోసం జరిగిన పోరాటాల్లో ఆమె జైలు జీవితం గడిపారని తెలిపారు. తుదిశ్వాస విడిచే వరకూ మహిళా ఉద్యమంలో పని చేశారన్నారు. తొలుత అనసూయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.కిషోర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు టి.సుకన్య, వి.వెంకటరమణ, హేమలత, ఎన్.రాజేశ్వరి, బి.జ్యోతి, ఎన్.దుర్గ, జి.సోనీ, ఆర్.రమాదేవి, జె.గీత, డి.సంధ్య, బి.గంగ, బి.శిరీష పాల్గొన్నారు.

ఎఎస్ఆర్.నగర్ వాసులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - టి నరసాపురం

అల్లూరి సీతారామరాజు నగర్ గుడిసెవాసులకు విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. ఎపి కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభ జయప్రదం కోరుతూ స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో రైతుసంఘం నాయకులు అనుమోలు మురళి అధ్యక్షతన జనరల్‌బాడీ నిర్వహించారు. ముఖ్యఅతిథి రవి మాట్లాడుతూ మండలంలోని ఎఎస్ఆర్.నగర్‌లో 2010 నుండి అనేక పోరాటాలు, ఉద్యమాలు చేస్తూనే ఉన్నారని, ఇప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామానికి కరెంటు నీరు సౌకర్యం కల్పించలేదని అన్నారు. హైకోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చినా కోర్టు ధిక్కారం కేసు జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం కరెంటు, తాగునీట్లి సౌకర్యం కల్పించలేదన్నారు. వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఆ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు తుమ్మల సత్యనారాయణ, మడకం సుధారాణి, పుసం చిన్నసూర్యారావు, కుంజ కిరణ్, తాటి భూషమ్మ, పి.లక్ష్మణరావు, వి.లక్ష్మి పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌కు రెండో ర్యాంక్

పని తీరు ఆధారంగా ర్యాంకులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి - ఏలూరు

పని తీరు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ర్యాంకులు ఇచ్చింది. ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు రెండో ర్యాంకు లభించింది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నాలుగు అంశాల్లో కలెక్టర్ల పనితీరు ఆధారంగా ఈ ర్యాంకులు ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జూన్ నుంచి నవంబర్ వరకు సేకరించిన సమాచారం ఆధారంగా ఈ ర్యాంకులు కేటాయించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడం, స్పందనలో వచ్చిన ఫిర్యాదులను సమర్ధవంతంగా పరిష్కరించడం, 'పేదలందరికీ ఇల్లు' కింద ఇళ్ల నిర్మాణం, గ్రామాల రీసర్వే వంటి అంశాల్లో పనితీరు ఆధారంగా వీటిని కేటాయించారు. దీనిలో వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్‌కు మొదటి ర్యాంక్ దక్కగా, ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు రెండో ర్యాంకు లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు వివిధ శాఖల జిల్లా అధికారులు అభినందనలు తెలిపారు.

ఉపాధి హామీ.. నిధుల లేమి..!

కేంద్ర ప్రభుత్వ విధానాలతో అల్లాడుతున్న వ్యవసాయ కార్మికులు

బకాయి వేతనాల కోసం తప్పని పోరుబాట

ప్రజాశక్తి - పశ్చిమ డెస్క్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాకులను కొట్టి గెద్దలకు వేస్తున్న చందంగా పేదలపై పన్నుల భారాలు మోపి వసూలు చేసిన డబ్బు బడా పెట్టుబడిదారులకు అప్పనంగా దారబోస్తోంది. కరోనా ప్రభావం తదితర కారణాల రీత్యా లక్షలాది చిన్న పరిశ్రమలు మూతపడి కోట్లాది మంది కార్మికులకు ఉపాధిలేక వలస బాటపట్టారు. ఈ తరుణంగా గ్రామీణ భారతంలో పేద, మధ్య తరగతి రైతులు చేసిన అప్పులు తీర్చలేక భూములు అమ్ముకుని వ్యవసాయ కార్మికుల జాబితాలో చేరుతున్నారు. ఫలితంగా పనిలో పోటీ ఏర్పడి వేతనాలు పడిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పనులకు నిధుల కేటాయింపు పెంచి ప్రజల కొనుగోలు శక్తి పెంచే చర్యలు చేపట్టాలి. బడ్జెట్లో రూ.2.40 లక్షల కోట్లు కేటాయించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఇవేమీ పట్టని కేంద్రం గతంకన్నా ఈ బడ్జెట్లో రూ.25 వేల కోట్లు కేటాయింపు తగ్గించడం కూలీల పట్ల బిజెపి ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఏపాటిదో చెప్పకనే చెబుతోంది. పైగా ఉపాధి పనుల్లో మార్పులు తెచ్చి కూలీలను దూరం చేసే విధంగా వ్యవహరిస్తోంది. ఒకపూట పని స్థానంలో రెండు పూటలు పని చేయాలని, 20 మంది ఉండే గ్రూపుని 40 లేదా 50 మంది గ్రూపుగా మార్పు చేస్తూ, మహిళలనే గ్రూపులీడర్‌గా ఎంపిక చేసి సైట్ సూపర్‌వైజర్‌ను నియమిస్తున్నారు. దీనివల్ల ఉపాధి హామీ పనులపైనా ఆధారపడి జీవిస్తున్న ఎస్‌సి, ఎస్‌టిల్లో చదువుకున్న మహిళలు లేక నష్టపోతున్నారు. చేసిన పనికి నెలలు తరబడి బిల్లులు ఇవ్వడంలేదు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు వేసవిలో సమ్మర్ అలవెన్స్ పేరిట అదనపు వేతనం ఇచ్చేవారు. అది నేడు రద్దు చేయడంతో వేతనాలు మరింతగా తగ్గిపోయాయి. రూ.250 రావాల్సిన చోట రూ.100కు మించడం లేదు. ఈ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలని అనేకమంది ఆర్థికవేత్తలు, ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు డిమాండ్ చేస్తుంటే కేంద్రం దానికి భిన్నంగా ముందుకు సాగుతోంది.

జిల్లాలో వ్యవసాయ కార్మికులు, పేదల కొనుగోలు శక్తి పెరుగుతుంది అంటే అది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారానే అని చెప్పొచ్చు. ఈ కాలంలో ఉపాధి హామీ కూలీలకు వేతనాలు సకాలంలో అందకపోవడం, చట్టప్రకారం ఇవ్వకపోవడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింగపాలెం, పెదవేగి, దెందులూరు, చింతలపూడి మండలాలతోపాటు ఏజెన్సీ ప్రాంతంలో పేదలకు వ్యవసాయ పనులు లేని రోజుల్లో ఉపాధి హామీ పనులు ఆసరాగా నిలిచాయి. అలాంటి పనుల కల్పనలో ఈ జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉందని జిల్లా అధికారులు చెబుతున్నా ఆచరణలో ఇంకా లోటు కనబడుతూనే ఉంది. తెలంగాణ నుండి ఆంధ్రాలో కలిసిన మండలాల్లోని కూలీలకు వేతనాలు అందడం లేదు. ఆయా మండలాల్లో ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. జిల్లాలోని 27 మండలాల్లోనూ ఈ పనుల కల్పన మరింత పెరగాల్సి ఉంది. కూలీలు తమ బకాయిల కోసం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన రోడ్డెక్కి వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తే గాని సొమ్ములు ఖాతాల్లో జమకాని పరిస్థితి ఉంది. రానున్న రోజుల్లోనైనా 200 రోజులు పని చూపడంతోపాటు కనీస వేతనం రూ.600 వచ్చేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టాలి.

ఉపాధి కూలీల సమస్యలపై నిరంతర పోరు

పివి.రామకృష్ణ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

జిల్లాలో ఉపాధి కూలీలు, పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జిఒలో ఉన్నట్లు కొత్త యాప్ ద్వారా ఆన్‌లైన్ చేసే పద్ధతి వల్ల పేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. దీనివల్ల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎపిఒలు అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనులు సాగించాలి. ఉపాధి కూలీలకు అండగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నిలుస్తోంది. ఈ నేపథ్యంలో సంఘం 29వ రాష్ట్ర మహాసభ పశ్చిమ ఏజెన్సీ ముఖద్వారమైన జంగారెడ్డిగూడెంలో డిసెంబర్ 8, 9, 10 తేదీల్లో జరగనుంది. ఈ మహాసభ సందర్భంగా ఆరో తేదీన పోలవరం నిర్వాసితులు, ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికుల పోరాటాల చరిత్రతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశాం. పేదలందరికీ ఉచిత వైద్యశిబిరం నిర్వహించబోతున్నాం. ఏడో తేదీన ప్రజావాగ్గేయకారుడు గోరేటి వెంకన్న, ప్రజానాట్యమండలి కళాకారులతో కూలోళ్ల ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మహాసభల జయప్రదానికి అంతా సహకరించాలి.

యూనియన్ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

భీమడోలు బ్రాంచి సీనియర్ మేనేజర్ రొక్కం శ్రీధర్

ప్రజాశక్తి - భీమడోలు

యూనియన్ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఆ బ్యాంక్ భీమడోలు బ్రాంచి సీనియర్ మేనేజర్ రొక్కం శ్రీధర్ కోరారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ తమ శాఖ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. దీనిలో భాగంగా రైతులకు, కౌలు రైతులకు పంట రుణాలను పావలా వడ్డీకే అందజేస్తు న్నామన్నారు. నిర్ణీత కాల వ్యవధిలోగా గడువు మీరకుండా రుణాలను చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీ పథకం అమలు చేస్తున్నామన్నారు. రూ.మూడు లక్షల వరకు సదరు రుణాలు తీసుకున్న రైతులకు వడ్డీ రాయితీ అవకాశం వర్తిస్తుందన్నారు. తమ శాఖ రూ.125 కోట్ల టర్నోవర్ తో ఉందని, రూ.75 కోట్లు రుణాలుగా ఇచ్చామని, మిగిలిన మొత్తాలు డిపాజిట్ల రూపంలో ఉన్నాయని వివరించారు. బ్యాంకు శాఖలో జీతాలు ఖాతా ఉన్న ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహం అందజేస్తున్నామన్నారు. వారి ఖాతా నిర్వహణకు కనీస మొత్తాల నిల్వ.పరిమితిపై ఆంక్షలు లేవన్నారు. బీమా, వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. లాకర్ల నిర్వహణ, రుణాలను తీసుకునే సమయంలో ఇతర ప్రాసెసింగ్ కోసం అతి తక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నామన్నారు. వాహన రుణాలపై రాయితీ ఉంటుందన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే క్రమంలో గృహనిర్మాణ రుణాలుగా యూనిట్ మొత్తంలో 90 శాతం వరకు రుణంగా అందజేస్తున్నామన్నారు. వ్యక్తిగత రుణాల సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. చిన్న వ్యాపారులను ఆదుకునేందుకు రూ.10 లక్షలు వరకు ముద్ర రుణాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హామీ లేకుండా అందజేస్తున్నామని తెలిపారు. శాఖ ద్వారా 250 వరకు స్వయం సహాయక సంఘాలు లావాదేవీలు నిర్వహిస్తున్నాయన్నారు. వీరికి రూ.20 లక్షల వరకు రుణాలను ఇచ్చే అవకాశం ఉందని, ఇప్పటికే పలువురు అవకాశాన్ని వినియోగించుకుంటున్నారని, మిగిలినవారు వినియోగించుకోవాలని కోరారు.



జాతీయస్థాయి టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థులు

జాతీయస్థాయి యోగా టోర్నమెంట్‌కు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మండల పరిధిలోని తోటపల్లి హీల్ ప్యారడైజ్‌కు చెందిన విద్యార్థులు అండర్ 14విభాగంలో జాతీయస్థాయి యోగా టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. గత నెల 25 నుంచి 27వ తేదీ వరకు తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన నాలుగు రాష్ట్రాల పోటీల్లో హీల్ బృందం రెండో స్థానం సాధించి, ఈ నెలలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్యప్రసాద్, కార్యదర్శి తాతినేని లక్ష్మి, సిఇఒ కూరపాటి అజయ్‌కుమార్, ప్రిన్సిపల్ ధవళ సుశీల విద్యార్థులను అభినందించారు.

విజయలక్ష్మి మృతి బాధాకరం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకురాతి జగన్మోహన్‌రావు సతీమణి విజయలక్ష్మి మృతికి ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఏలూరు జిల్లా కన్వీనర్ పిప్పళ్ల ఆదిశేషు తీవ్ర సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతులను చేయటానికి కళారూపాల ద్వారా జగన్ పనిచేస్తుంటే మహిళా సంఘం కార్యకర్తగా ప్రజలతో మమేకమై విజయలక్ష్మి పనిచేశారని తెలిపారు. కుటుంబ సభ్యులందరూ ఉద్యమ జీవితంలో నిలబడి పని చేసేందుకు ఆమె ఎంతగానో కృషి చేశారన్నారు. మతోన్మాద పాసిస్టు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకవర్గాలను ధీటుగా ఎదుర్కొనే సమయంలో ఆమె మృతి చెందటం బాధాకరమని ఆదిశేషు తెలిపారు. పార్టీ ఫీడర్ అనంతరం ప్రజానాట్యమండలి పునరుద్ధరణ కోసం జగన్‌తోపాటు విజయలక్ష్మి కూడా తోడ్పాటు అందించారని ఆదిశేషు తెలిపారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

చింతలపూడి : దళిత, గిరిజన, పేదలకు దక్కాల్సిన వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి సంపన్నులు, రాజకీయ నాయకుల కబ్జాకు గురవుతుండటం రెవెన్యూ, అటవీ శాఖల వైఫల్యమేనని సిపిఎం మండల కన్వీనర్ రామిరెడ్డి సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ప్రభుత్వ భూమిని రాజకీయ నాయకుల అండదండలతో కబ్జా చేశారని పేర్కొన్నారు. పట్టాయిగూడెంలో 130 ఎకరాల భూకబ్జాపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టి భూములను స్వాధీనం చేసుకుని ఆయా ప్రాంతాల్లో భూమిలేని దళిత, గిరిజన, పేదలకు పంచాలని పేర్కొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించాలని తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ కొయ్యా పుష్పలత అన్నారు. మండలంలోని గంగన్నగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ కొయ్యా పుష్పలత ఐడెంటీ కార్డులను శుక్రవారం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని చెప్పారు.

7, 8, తేదీల్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ

చింతలపూడి : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు తోర్లపాటి బాబు డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐదో మహాసభ వాల్‌పోస్టర్లను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది సంఖ్య పెంచకపోతే పట్టణాల్లో పారిశుధ్యం మెరుగు పడదన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో ఒంగోలులో నిర్వహించే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐదో మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మండల అధ్యక్షులు వెలగాడ అమరావ, కార్యదర్శి పడిక్కల వాసు, కమిటీ సభ్యులు శ్రీరామ్, కోటయ్య, యేసుపాదం, ప్రసన్నకుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన

కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి నివారణ నిమిత్తం రూ.43 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు ప్రభుత్వ వేగవంతం పుంజుకుందని ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు తెలిపారు. దిబ్బగూడెంపాడు పంచాయతీ కేచిప్పగూడెంలో తాగునీటి ట్యాంకు నిర్మాణ పనులకు శుక్రవారం సర్పంచి సున్నం శాంతికుమారి ఆధ్వర్యంలో జెడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీలక్ష్మితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

గవరవరంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలోని గవరవరంలో వైసిపి గ్రామ కన్వీనర్ చీమకుర్తి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు బొడ్డు రత్నకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ సమస్య మూడు నెల్లో పరిష్కారం చేయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.

నేరాలు - ఘోరాలు

తెప్పోత్సవంలో అపశృతి
ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని సింగరాయపాలెంలో జరుగుతున్న షష్ఠి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన తెప్పోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. ఆలయం వద్ద ఉన్న పుష్కరిణిలో స్వామివారిని హంస వాహనంపై ఊరేగిస్తుండగా మందుగుండు సామగ్రి పేలడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలో తెప్పోత్సవం చూసేందుకు వచ్చినవారిలో ముగ్గురు గాయాలపాలయ్యారు. గాయాలపాలైనవారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. ముగ్గురిని స్థానికులు 108 వాహనంలో గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గుడివాడ నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మండవల్లి : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని భైరవపట్నంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని లింగాల గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ గుమ్మడి కిషోర్ (24) భైరవ పట్నానికి చెందిన ప్రసాద్ షాపులో గురువారం ఎలక్ట్రికల్ పని చేసేందుకు వెళ్లాడు. కరెంట్ పని చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కిషోర్ కింద పడిపోయాడు. దీంతో స్థానికులు అతనిని కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కిషోర్ తండ్రి శాంతారావు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కిషోర్ మృతదేహానికి పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

నూజివీడులో చోరీ

నూజివీడు : నూజివీడు పట్టణం ఆర్‌ఆర్.పేటలో గురువారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. విజయవాడ రూరల్ మండలం నూరుపల్లిలో లైన్‌మెన్‌గా పని చేస్తున్న బాణావతు బాలకృష్ణ ఇంటిలో 20 కాసుల బంగారం, రూ.45 వేల నగదు చోరీకి గురయ్యాయి. బాలకృష్ణ ఇంటిలో అద్దెకు దిగిన భార్యాభర్తలే చోరీకి పాల్పడినట్లు బాధితులు పేర్కొన్నారు. చోరీ చేసిన దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గతంలో ఈ దంపతులు అనేక చోరీ కేసుల్లో ఉన్నట్లు సమాచారం.

కాట్రేనిపాడులో ట్రాక్టర్ దగ్ధం

ముసునూరు : ట్రాక్టర్ దగ్ధమైన సంఘటన మండలంలోని కాట్రేనిపాడులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాట్రేనిపాడు గ్రామానికి చెందిన వేదిరెడ్డి నాగరాజు ట్రాక్టర్ గురువారం రాత్రి ఇంటి ఎదుట నిలిపారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం లేచి చూసేసరికి ట్రాక్టర్ దగ్ధమై ఉంది. దీంతో బాధితుడు వెంకటేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ ఎం.కుటుంబరావు తెలిపారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈకింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - నూజివీడు

గన్నవరంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన ఫెన్సింగ్ గేమ్ రాష్ట్ర స్థాయి సెలక్షన్లలో జూనియర్ సీనియర్ విభాగాల్లో శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధికారాణి తెలిపారు. జూనియర్ బాలికల విభాగంలో పల్లగాని ఈశ్వరి, ఎం.మేఘన, సింహాద్రి, వసుంధర, నందిని, జయశ్రీ, అనూష, చిన్నం శెట్టి గుణశ్రీ, సీనియర్ బాలికల విభాగంలో గండికోట వాసవి, జూనియర్ బాలుర విభాగంలో మట్టా రాజేష్, పల్లగాని రోహిత్, పి.నిఖిల్, సీనియర్ బాలుర విభాగంలో విజయ్ కుమార్ ఎంపికయ్యారని తెలిపారు. 5, 6, 7 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్రను పలువురు అభినందించారు.

గృహనిర్మాణ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

జగనన్న గృహ నిర్మాణ లబ్ధిదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు అధికారులకు సూచించారు. మండలంలోని బొర్రంపాలెం, వీరభద్రవరం గ్రామాల్లో లబ్ధిదారులకు శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సూరిబాబు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం విషయంలో లబ్ధిదారులకు సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎవరైనా గృహం నిర్మించుకోలేకపోతే వారికి అండగా ఉంటామని, కాంట్రాక్టు ప్రాతిపదికన ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజుగూడెం సర్పంచి జల్లా మూర్తి, ఎంపిటిసి సభ్యులు మామిళ్ల సత్తిబాబు, నాయకులు ఉమ్మడి తేజ, హౌసింగ్ ఎఇ రాధాకృష్ణ పాల్గొన్నారు.

'టిడిపి నేతలు దాడి చేశారు'

చింతలపూడి : టిడిపి నాయకులు, కార్యకర్తలు అన్యాయంగా తన కారు అద్దాలు పగులకొట్టారని వైసిపి ప్రగడవరం వైస్ సర్పంచి రమేష్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆయన శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నవంబర్ 30వ తేదీన చంద్రబాబు పర్యటన సందర్భంగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద టిడిపి ఫ్లెక్సీలు కడుతుంటే వద్దని ఒక టిడిపి నాయకునికి ఫోన్ చేసి చెప్పామన్నారు. తాను తన కారులో చింతలపూడి ఎఎంసి కార్యాలయం నుంచి ప్రగడవరం వెళ్తుండగా టిడిపి కార్యకర్తలు తన కారు అద్దాలు పగులుకొట్టారని తెలిపారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని చెప్పారు. దీంతో వారు గురువారం మధ్యాహ్నం సమయంలో వైసిపి కార్యకర్తపై దాడి చేశారని తెలిపారు.

మహిళలపై హింసను రూపుమాపేందుకు కృషి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మాట్లాడుతున్న స్నేహన్

మహిళలపై హింస మానవ మనుగడకు మంచిది కాదని సచివాలయాల శాఖ సామాజిక ప్రవర్తన మార్పు సమాచార విభాగం జిల్లా కోఆర్డినేటర్ టిఎన్.స్నేహన్ అన్నారు. హింసను ఎదుర్కోవటానికి విస్తృత అవగాహన కోసం "సేఫ్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం స్పెషల్ ఎవేర్నెస్ టు ఫీమేల్స్ ఇన్ ఏలూరు (ఎస్ఎఎఫ్ఎ) కార్యక్రమాన్ని కొయ్యలగూడెంలో నిర్వహించారు. ప్రపంచ స్త్రీ హింస వ్యతిరేక ప్రచారోద్యమంలో భాగంగా స్త్రీ శక్తి భవనంలో మహిళలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహన్ మాట్లాడుతూ ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడకుండా ఇంటి వద్ద నుంచే హింస ప్రారంభమవుతుందన్నారు. ఆహారం విషయంలో కూడా వ్యత్యాసం చూపే తల్లులు ఉండటంతో ఆడపిల్లల్లో రక్తహీనత కనిపిస్తుందన్నారు. ఆడపిల్లల ఆశలు నెరవేరకుండా చిన్నప్పుడే పెళ్లిళ్లు చేయటం కూడా హింసేనన్నారు. మహిళలు హింసను రూపుమాపటానికి ముందుకు రావాలన్నారు. గృహ హింస, లైంగిక హింసను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మహిళలపై హింస రూపుమాపటానికి జరుగుతున్న ప్రచారోద్యమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత పరింపూడి గ్రామ సచివాలయం-2 సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పరింపూడి రామాలయం, తారకరామనగర్ అంగన్‌వాడీ కేంద్రాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సుబ్రహ్మణ్యం, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చిన్నాయమ్మ, ఐకెపి సిసిలు కృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యకాస రాష్ట్ర మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ముసునూరు

ఈ నెల 7, 8 ,9వ తేదీల్లో జంగారెడ్డిగూడెంలో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జి.రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పిల్లి మురళి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ముసునూరు మండపం సెంటర్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆ సంఘం 29వ రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి.రాజు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక కష్టనష్టాలను నాయకులకు తెలిపేందుకు ఈ మహాసభ కార్యక్రమం వ్యవసాయ కార్మికులకు బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి శ్రీను, తలకొండ వెంకటేశ్వరరావు, పిల్లి మురళి, కొండిబోయిన రామకృష్ణ పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి చాకిరి శివనాగరాజు పిలుపునిచ్చారు. మండలంలోని నెక్కలం గొల్లగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘ 29వ రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఆగిరిపల్లి మండల అధ్యక్షులు సత్తు కోటేశ్వరరావు, ఎం.నరేష్, రవీంద్ర, మహిళలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన అవసరం

గణపవరం : బాల్య వివాహాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విజయవాడ సిద్ధార్థ కళాశాల గైనకాలజి ఎం.సబిత అన్నారు. స్థానిక డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు బాల్య వివాహాలపై శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు. సబిత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం డాక్టర్ సబితను కాలేజీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. కాలేజీలో ప్రథమ సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు నిర్వహిస్తున్న స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం 21వ రోజు ఘనంగా నిర్వహించారు. 21 రోజుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని 5న ధర్నా

చింతలపూడి : ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల ఐదో తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీల సందర్శనలో భాగంగా యర్రగుంటపల్లి గ్రామంలో లబ్ధిదారులను ఆయన శుక్రవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షలు సరిపోవడం లేదని, ఇల్లు నిర్మించుకోకపోతే రద్దు చేస్తామని అధికారులు చెబుతున్నారని, దీంతో అప్పులు చేసి నిర్మాణ పనులు చేపడుతున్నామని లబ్ధిదారులు వాపోయారని చెప్పారు. సిమెంట్, ఇసుక, ఐరన్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1.80 లక్షలు సరిపోవని, రూ.ఐదు లక్షలు కేటాయించాలని కోరారు. ఈ మేరకు ఐదో తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాలకు లబ్ధిదారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జంగా రామచంద్రారెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పుల్లూరు సోమశేఖర్, తోర్లపాటి బాబు ఉన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

కలిదిండి : పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుత్యాని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారపల్లి రమణరావు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతు రాజు బాలాజీ, ఉపాధ్యక్షులుగా పరసా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా బత్తిన సూరిబాబు, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ అక్బర్, కోశాధికారిగా సానబోయిన సత్యనారాయణ, బండారు కనకలింగేశ్వరారావు, పది మంది సభ్యులతో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

ప్రజాశక్తి - నూజివీడు

మాట్లాడుతున్న వక్తలు

స్వాతంత్ర అమృత్సోత్సవాలు, వివేకానంద కేంద్ర కన్యాకుమారి స్వర్ణోత్సవాలు సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వామి వివేకానంద భావజాలంతో కూడిన వ్యక్తిత్వ వికాస తరగతుల నిర్వహణలో భాగంగా నూజివీడు పట్టణ, పరిసర ప్రాంతాల్లోని పలు విద్యాసంస్థలలో ఆరు వేల మంది విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించినట్లు నూజివీడు రూరల్ సిఐ అంకబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద కేంద్ర, ఆంధ్ర ప్రాంతం నుంచి తొమ్మిది మంది వక్తలు మాట్లాడుతూ యువత బాధ్యతలను విస్మరించి మాదక ద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలంటే స్వామి వివేకానంద వంటి మహోన్నత వ్యక్తి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ శర్మ ఆదేశాల మేరకు నూజివీడు డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు సిఐ తెలిపారు.

షాలేమా ఫంక్షన్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని మొయ్యేరులో షాలేమా లూథరన్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఫంక్షన్ హాలును ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఫంక్షన్ హాలు నిర్మించడం శుభ సూచికమన్నారు. అందరికీ ఉపయోగపడేలా ఫంక్షన్ హాలు నిర్మించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దూళ్ల కుటుంబరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంపిడిఒ తనిఖీలు

ప్రజాశక్తి - చాట్రాయి

మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలోని గొల్లగూడెం ఎంపిపి పాఠశాలలో ఎంపిడిఒ మురళీమోహన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల హాజరు పట్టి, మధ్యాహ్న భోజన వివరాల రికార్డులు పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యార్థుల రాకపోకలకు సరైన దారి లేకపోవడం గుర్తించి దీనిపై కలెక్టర్‌కు నివేదిక అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంటిబాబు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

ప్రజాశక్తి - చాట్రాయి

ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని, ఓటు ద్వారానే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఉందని చాట్రాయి తహశీల్దార్ సిహెచ్.విశ్వనాధరావు అన్నారు. చాట్రాయి గ్రామంలోని వికాస్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు ఓటు హక్కు విలువ దాని ప్రాధాన్యతను శుక్రవారం వివరించారు. ఈ కార్యక్రమంలో వికాస్ కాలేజీ ప్రిన్సిపల్ రామమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - చాట్రాయి

చాట్రాయి గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతుండటంతో గ్రామంలోని దళితవాడలో శుక్రవారం చాట్రాయి పిహెచ్‌సి డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని పరీక్షించి మందులు అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం కె.సుజాత, జివి.రమణ, హెచ్‌వి.జయలక్ష్మి, వాసు పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

మండవల్లి : ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ సకాలంలో అందించేలా వాలంటీర్లు గ్రామంలోని ప్రజలకు సేవలందించాలని ఎంపిడిఒ పి.మల్లేశ్వరి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉనికిలి, గన్నవరం గ్రామాల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు శుక్రవారం ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇద్దరు వాలంటీర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. నూతనంగా ఎంపికైన వాలంటీర్లు గ్రామంలోని తన పరిధిలో ఉన్న గృహాలకు అందు బాటులో ఉంటూ ప్రభుత్వ పరంగా అందించే సేవలను వారికి సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

చంద్రబాబు పర్యటన విజయవంతంపై హర్షం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతమైందని టిడిపి స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని గురవాయిగూడెం టిడిపి మండల కమిటీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షులు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో జిల్లా పర్యటనలో భాగంగా చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో పర్యటనలను విజయవంతం చేసిన కార్యకర్తలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు పర్యటన అనంతరం చింతలపూడిలో వైసిపి నేతలు చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మ దహనం చేయడం హేయమైన చర్య అన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న చంద్రబాబు నాయుడుకు సమాధానం చెప్పలేక ఇలాంటి వ్యతిరేక చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు చిటికెన శ్రీను, టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి ఆకుమర్తి రామారావు, బాకి రాధాకృష్ణరెడ్డి, ఉండవల్లి చంద్రరావు, సింహాద్రి రవి, గద్దె సతీష్, చిటికెన సురేష్, దల్లి మణికంఠ రెడ్డి పాల్గొన్నారు.

డ్రెయినేజీ పూడికతీత

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని వరదరాజపురం గ్రామంలో ఎస్‌సి పేట, బిసి పేటలో ఉన్న కప్పలమ్మ ఆలయం వద్ద డ్రెయినేజీ పూడిక తీత పనులు చేయించినట్లు గ్రామ సర్పంచి కొండేటి నరసింహమూర్తి తెలిపారు. డ్రెయినేజీలో షీల్డ్ ఉండడంతో మురుగునీరు పారక స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డ్రెయినేజీ పూడిక తీత పనులు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆర్‌డివి.ప్రసాద్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ వసతి గృహాల నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అసోసియేషన్ (ఏలూరు బ్రాంచ్)ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు అంకాలగూడెం ఎస్‌సి బాలుర హాస్టల్ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షులు వి.సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, గౌరవాధ్యక్షు లుగా డి.రాజలాల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.రాఘవేంద్రరావు, కోశాధికారిగా పి.వెం కటలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బి.ఆశీర్వాదం, జిల్లా సలహాదారుగా సిహెచ్.చిన్నఏసు, జిల్లా ఉపాధ్యక్షులుగా డి.పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

'రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి - చింతలపూడి

వైసిపి వైస్ సర్పంచి రమేష్ రెడ్డిపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అలగ రవికుమార్ కోరారు. ప్రగడవరం మాలపల్లి గ్రామానికి చెందిన మహాలక్ష్ముడుపై రమేష్‌రెడ్డి అనుచరులు దాడి చేయడంతో మహాలక్ష్ముడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని రవికుమార్ అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహాలక్ష్ముడును ఆయన శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రగడవరం పంచాయతీలో వైసిపి వైస్ సర్పంచి రమేష్ రెడ్డి, అతని అనుచరుడు కొట్టిరెడ్డి అక్కడ ఎస్‌సిలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దళితులపై దాడులు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం ఎస్ఐ హరికృష్ణకు వినతిపత్రం అందించారు.

పేరు మార్పు

నా పాత పేరు **పొన్నాడ సత్యవతి, తండ్రి: వెంకట్రావు** అను నేను **కోటిచుక్కల హేమ సత్యవతి, భర్త: రవికుమార్,** డో.నెం. 1-121, రజకవీధి, మండపాక, తణుకు మండలం, ప॥గో॥జిల్లా-534218 నివాసి అయిన నేను ఇందుమూలముగా పత్రికా ముఖముగా తెలియజేయునదేమనగా **నాపేరు కోటిచుక్కల హేమ సత్యవతిగా పిలుస్తారని అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇదే పేరు అవును అని ధృవీకరిస్తున్నాను.**

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
భీమవరం బ్రాంచ్
డి.నెం.2-1-39, రామ్స్ ప్లాజా, జె.పి.రోడ్డు, భీమవరం-534202.
☎ 08816-222540, 224124/125, e-mail: iob1091@iob.in
Touching Hearts Spreading Smiles

(అనుబంధం-IV) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ కలిదిండి రంగరాజు, తండ్రి: నరసింహరాజు** మరియు **2) శ్రీ కలిదిండి రామాంజనేయరాజు, తండ్రి: రంగరాజు,** డోర్ నెం.1.120, ఆంధ్రాబ్యాంక్ ఎదురు, వెంప గ్రామము, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా (ఇప్పటి నుండి 'ఋణగ్రహీతలు'గా పేర్కొనబడును), **3) శ్రీ కలిదిండి లక్ష్మీ నరసింహరాజు, తండ్రి: రంగరాజు, 4) శ్రీమతి కలిదిండి రమావతి, భర్త: రంగరాజు, 5) శ్రీమతి పెనుమత్స వెంకట నాగ అనూరాధ, భర్త: సూర్యనారాయణరాజు,** డోర్ నెం.1.120, ఆంధ్రాబ్యాంక్ ఎదురు, వెంప గ్రామము, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా **(హామీదారులు)** వార్లను నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **ది.29.05.2022 నాటికి రూ.45,65,282/-** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు ఒప్పందం ప్రకారం దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినందిగా **ది.29.05.2022** న డిమాండ్‌నోటీసు జారీచేయబడినది.

1) ఋణగ్రహీతలు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, పైన పేర్కొన్న చట్టంలోని, 8వ నిబంధనతో సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను **30 నవంబర్ 2022**వ తేదీన దిగువ సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

2) ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఏదేని లావాదేవీలు జరిపినట్లయితే అవి **ది.29.05.2022 నాటికి రూ.45,65,282/-** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారము జమకూడు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥ **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** తనఖాకు లోబడి ఉంటాయి. పైన తెలిపిన డిమాండ్ నోటీసు జారీచేసిన తేదీనుండి తరువాత ఏదేని చెల్లించినవి మినహాయించవలయును. స్వాధీనపు నోటీసునాటికి బకాయి మొత్తము **రూ.48,38,761/-** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు ఒప్పందం ప్రకారం దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చుల మొత్తంతో సహా ఛార్జీలకు లోబడి ఉంటాయి.

3) సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు లభ్యమయ్యే సమయము గురించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) ని బకాయిదారులు గమనించగలరు.

స్థిరాస్తుల యొక్క వివరములు

ఐటమ్ నెం.I- **1)** శ్రీ కె.రంగరాజు, తండ్రి: నరసింహరాజు, **2)** శ్రీ కె.రామాంజనేయరాజు, తండ్రి: రంగరాజు, **3)** శ్రీ కె.లక్ష్మీనరసింహ రాజు, తండ్రి: రంగరాజు, **4)** శ్రీమతి పెనుమత్స వెంకట నాగ అనూరాధ, భర్త: సూర్య నారాయణ రాజు గార్ల పేరునగల ఆస్తి.

ప్లాట్ నెం.1: ఆర్‌యస్ నెం.292/బి2 నందు మొత్తం య॥ 1.93 సెం॥ విస్తీర్ణములోని య॥ 0.50 సెం॥ విస్తీర్ణముగల ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కలిదిండి సత్యనారాయణరాజు యొక్క స్థలము; **పడమర:** కలిదిండి సూరపరాజు మరియు ఇతని కుమారుని యొక్క స్థలము; **ఉత్తరం:** పంట కాలువ; **దక్షిణం:** ఆర్‌యస్ నెం.292/బి3 లోని స్థలము. **ప్లాట్ నెం.2:** ఆర్‌యస్ నెం.292/బి3 నందు య॥ 1.73 సెం॥ విస్తీర్ణముగల ఆస్తి. **ప్లాట్ నెం.3:** ఆర్‌యస్ నెం.292/ఎ5 నందు మొత్తం య॥ 0.92 సెం॥ విస్తీర్ణములోని య॥ 0.46 సెం॥ విస్తీర్ణముగల ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కలిదిండి రామకృష్ణరాజు యొక్క స్థలము; **పడమర:** కనుమూరి రఘుపతిరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** పుంత; **దక్షిణం:** పంట కాలువ. **(పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, మొగల్తూరు యస్ఆర్ఓ, వెంప గ్రామము నందు ప్లాట్ నెం.1 నుండి 3 వరకు మొత్తం విస్తీర్ణం య॥ 2.69 సెం॥).**

ఐటమ్ నెం.II- **1)** శ్రీ కె.రంగరాజు, తండ్రి: నరసింహరాజు, **2)** శ్రీ కె.రామాంజనేయరాజు, తండ్రి: రంగరాజు, **3)** శ్రీ కె.లక్ష్మీనరసింహ రాజు, తండ్రి: రంగరాజు, **4)** శ్రీమతి పెనుమత్స వెంకట నాగ అనూరాధ, భర్త: సూర్య నారాయణ రాజు గార్ల పేరునగల ఆస్తి.

ప్లాట్ నెం.1: ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీర్ణములోని య॥ 0.19 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కలిదిండి లక్ష్మీనరసయ్య యొక్క స్థలము; **పడమర:** కలిదిండి చిన సత్యనారాయణరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** దాట్ల రంగరాజు యొక్క స్థలము; **దక్షిణం:** కలిదిండి నరసింహరాజు యొక్క స్థలము. **ప్లాట్ నెం.2:** ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీర్ణములోని య॥ 0.19 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** దాట్ల రంగరాజు యొక్క స్థలము; **పడమర:** "బి" 2వ అయిటమ్ యొక్క స్థలము ఆస్తి; **ఉత్తరం:** కలిదిండి రంగరాజు యొక్క స్థలము; **దక్షిణం:** కలిదిండి సత్యనారాయణరాజు యొక్క స్థలము. **ప్లాట్ నెం.3:** ఆర్‌యస్ నెం.337/5 నందు మొత్తం య॥ 3.15 సెం॥ విస్తీర్ణములోని య॥ 0.16 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఆర్‌యస్ నెం.337/4 యొక్క స్థలము 2వ అయిటమ్ ఆస్తి; **పడమర:** "బి" షెడ్యూలు యొక్క స్థలము నరసింహరాజు ఇల్లు; **ఉత్తరం:** కలిదిండి రంగరాజు యొక్క స్థలము; **దక్షిణం:** పుంత. **ప్లాట్ నెం.4:** ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీర్ణములోని య॥ 0.00 5/8 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** "బి" షెడ్యూలు యొక్క స్థలము 5వ అయిటమ్; **పడమర:** కలిదిండి రామ కృష్ణంరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** గ్రామకంఠం పుంత యొక్క స్థలము; **దక్షిణం:** కలిదిండి రామ కృష్ణంరాజు యొక్క స్థలము. **ప్లాట్ నెం.5:** ఆర్‌యస్ నెం.351/9 నందు మొత్తం య॥ 1.39 సెం॥ విస్తీరములోని య॥ 0.11 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కె.లక్ష్మీనరసయ్య మరియు ఇతరుల యొక్క స్థలము; **పడమర:** "ఎ" షెడ్యూలు యొక్క స్థలము 6వ అయిటమ్; **ఉత్తరం:** బి షెడ్యూలు యొక్క స్థలము య॥ 0.30 సెంట్లు; **దక్షిణం:** దాట్ల రంగరాజు యొక్క ఆస్తి ఇంటి స్థలము. **ప్లాట్ నెం.6:** ఆర్‌యస్ నెం.351/7 నందు మొత్తం య॥ 0.32 సెం॥ విస్తీరములోని య॥ 0.23 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఆర్‌యస్ నెం.351/9 లోని స్థలము; **పడమర:** ఆర్‌యస్ నెం.351/6 లోని "బి" షెడ్యూలు యొక్క స్థలము; **ఉత్తరం:** పెనుమత్స సోమరాజు & ఇతరుల యొక్క స్థలము; **దక్షిణం:** ఆర్‌యస్ నెం.357/4 లోని స్థలము "ఎ" షెడ్యూల్ 2వ అయిటమ్. **ప్లాట్ నెం.7:** (పార్టీషన్ డీడ్ యొక్క "బి" షెడ్యూలు నుండి మరియు వెలుపల) ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.08 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కె.లక్ష్మీనారసయ్య యొక్క స్థలము 57.1; **పడమర:** "కలిదిండి చిన సత్యనారాయణరాజు" యొక్క స్థలము 691; **ఉత్తరం:** కె.రంగరాజు యొక్క ఆస్తి; **దక్షిణం:** పుంత 1221. **ప్లాట్ నెం.8:** ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.16 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** "ఎ" షెడ్యూల్ యొక్క స్థలము 2వ అయిటమ్; **పడమర:** కలిదిండి సత్యనారాయణరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** ఆర్‌యస్ నెం.351/6 లోని స్థలము, 5వ అయిటమ్; **దక్షిణం:** ఆర్‌యస్ నెం.337/5 లోని స్థలము 3వ అయిటమ్. **ప్లాట్ నెం.9:** ఆర్‌యస్ నెం.337/5 నందు మొత్తం య॥ 3.15 సెం॥ విస్తీరములోని య॥ 0.44 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఎ షెడ్యూల్ యొక్క ఇంటి ఆస్తి; **పడమర:** కలిదిండి కృష్ణంరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** కలిదిండి నరసింహరాజు యొక్క ఇతర స్థలము; **దక్షిణం:** పుంత. **ప్లాట్ నెం.10:** ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.00 5/8 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పార్టీషన్ డీడ్ యొక్క బి షెడ్యూల్‌లో పేర్కొనబడిన ఇతర స్థలము-151; **పడమర:** కె.రామకృష్ణంరాజు మరియు కుమారుల యొక్క స్థలము-151; **ఉత్తరం:** గ్రామ కంఠం నుండి కొంతమేరకు పి.యన్.రాజు యొక్క గోడ కొంతమేరకు; **దక్షిణం:** కె.రామకృష్ణంరాజు యొక్క కుమారుల స్థలము-851. **ప్లాట్ నెం.11:** ఆర్‌యస్ నెం.351/6 నందు మొత్తం య॥ 0.25 సెం॥ విస్తీరములోని య॥ 0.17 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పార్టీషన్ డీడ్ యొక్క ఎ షెడ్యూల్‌లో పేర్కొనబడిన ఆస్తి; **పడమర:** కె.సత్యనారాయణరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** పెనుమత్స నరసింహరాజు యొక్క స్థలము; **దక్షిణం:** బి షెడ్యూలులో పేర్కొనబడిన ఇతరుల స్థలము. **ప్లాట్ నెం.12:** ఆర్‌యస్ నెం.351/9 నందు మొత్తం య॥ 1.39 సెం॥ విస్తీరములోని య॥ 0.30 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కె.లక్ష్మీనరసయ్య మరియు ఇతరుల యొక్క స్థలము; **పడమర:** ఎ షెడ్యూలులో పేర్కొనబడిన ఇతరుల యొక్క స్థలము; **ఉత్తరం:** పెనుమత్స సోమరాజు యొక్క స్థలము; **దక్షిణం:** కలిదిండి లక్ష్మీనరసయ్య మరియు ఇతరుల యొక్క స్థలము. **(పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, నరసాపురం సబ్ డివిజన్, మొగల్తూరు యస్ఆర్ఓ, వెంప గ్రామము నందు ప్లాట్ నెం.1 నుండి 12 వరకు మొత్తం విస్తీర్ణం య॥ 2.154 సెం॥).**

ఐటమ్ నెం.III- **1)** శ్రీమతి కె.రమావతి, భర్త: రంగరాజు, **2)** శ్రీ కె.రంగరాజు, తండ్రి: నరసింహరాజు, **3)** శ్రీ కె.రామాంజనేయ రాజు, తండ్రి: రంగరాజు, **4)** శ్రీ కె.లక్ష్మీ నరసింహరాజు, తండ్రి: రంగరాజు, **5)** శ్రీమతి పెనుమత్స వెంకట నాగ అనూరాధ, భర్త: సూర్యనారాయణరాజు పేరునగల ఆస్తి. పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు యస్ఆర్ఓ, మొగల్తూరు సబ్-డివిజన్, వెంప గ్రామపంచాయతీ, వెంప గ్రామము, ఆర్‌యస్ నెం.268 నందు మొత్తం య॥ 3.37 సెం॥ విస్తీరములోని య॥ 1.37 సెం॥ విస్తీర్ణముగల ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** దాట్ల వరహాలరాజు యొక్క స్థలము; **పడమర:** కె.వి.సూర్యసుబ్బరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** కె.రంగరాజు యొక్క మిగిలిన ఆస్తి; **దక్షిణం:** రోడ్డు.

తేది : 30-11-2022
ప్రదేశం : భీమవరం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్